స్పోర్ట్స్ కాంప్లెక్స్ మంజూరు చేయాలి

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ ఓల్డ్ మీర్‌పేట్ బండబావి మైదానంలో అభివృద్ధిలో భాగంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మంజూరు చేయాలని కోరుతూ.. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి శుక్రవారం కార్పొరేటర్ జెర్రి పోతుల ప్రభుదాస్ వినతిపత్రం ఇచ్చారు.

- మల్లాపూర్

పనులు పూర్తిచేయాలి

చిలుకానగర్ బ్యాంక్ కాలనీలో కోటీ 20 లక్షలతో చేపట్టిన బాక్స్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులతో కలిసి పనులను పరిశీలించారు. డీఈ వినీల్‌గౌడ్, ఏఈ వినీత్‌రావు, నాయకులు ఏదుళ్ల కొండల్‌రెడ్డి, జగన్, శ్యామ్, రవీందర్‌రగౌడ్, షఫీ హనీఫ్‌గౌస్ పాల్గొన్నారు.

- రామంతాపూర్

అభివృద్ధి పనుల పరిశీలన

పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. శుక్రవారం పంపుగూడ శ్మశానవాటికలో రూ.27లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ పరిశీలించారు. గతంలో రూ.35 లక్షలతో పనులు పూర్తిచేశామనీ, మొత్తం రూ. 62లక్షలను కార్పొరేటర్ బడ్జెట్ నుంచి శ్మశానవాటిక అభివృద్ధికి వెచ్చించినట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పవన్‌కుమార్, పడమటి మల్లారెడ్డి, మహేష్ యాదవ్, పాండుయాదవ్ పాల్గొన్నారు.

- కాప్రా

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

భాస్కర్ యాదవ్‌ను ఇంటి వద్ద అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పోలీస్‌స్టేషన్‌కు తరలించిన బీఆర్ఎస్ నాయకులు

మేడ్చల్, డిసెంబర్ 20 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసే ప్రయత్నంలో భాగంగా బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నది. బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం ఉదయమే వారి ఇండ్ల వద్ద అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ వైర్మన్ భాస్కర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి విష్ణు చారి, కో – ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి లను అరెస్ట్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడుతున్న కారణంగానే కక్షతో కేటీఆర్ అరెస్ట్‌కు రంగం సిద్ధం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి, నిరసన అణదొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. 14 ఏండ్ల పాటు ఉద్యమించిన తమకు అరెస్ట్, కేసులు కొత్త కాదన్నారు. ప్రభుత్వం ఏమి చేసినా వెనక్కి తగ్గమని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, వైఫల్యాలపై పోరాడుతామని స్పష్టం చేశారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేయడం హేయమని మాల మహానాడు శామీర్‌పేట మండల అధ్యక్షుడు బొమ్మెర్ల నాగరాజు అన్నారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయాల వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం దగ్ధం చేశారు. అమిత్ షా మాటలకు నిరసన వ్యక్తం చేస్తూ.. అలియాబాద్, లాల్‌గడి మలక్‌పేట గ్రామాల్లో దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. కార్యక్రమంలో దళిత సేనా మండల ప్రధాన కార్యదర్శి నీరుడి బాలేశ్, లాల్‌గడి మలక్‌పేట అధ్యక్షుడు కైర బాలు, మాజీ సర్పంచ్ కైర రమేశ్, మాజీ వార్డు సభ్యుడు కనుకల లింగం, సుధాకర్, శ్రీకాంత్, కాలిదాస్, భానుచందర్, రాము పాల్గొన్నారు.

- శామీర్‌పేట

ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

మల్లాపూర్ : బీఆర్టీయూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపు మేరకు ఆటోడ్రైవర్ల సమస్యలపై అసెంబ్లీ ముట్టడిలో భాగంగా కాప్రా సర్కిల్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులను శుక్రవారం చర్లపల్లి పీఎస్‌కు తరలించారు. మ్యూనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, ఇన్సూరెన్స్, ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించే వరకు ఉద్యమాలు ఆగవని అవసరమైతే మంత్రుల ఇండ్లు ముట్టడిస్తామని యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అరెస్ట్ అయిన వారిలో యూనియన్ నాయకులు రామాంజనేయులు, గోపాల్‌నాయక్, రమేష్, శ్రీ నివాస్, దేవరాజ్, ప్రవీణ్, అనిల్, యాదగిరి, రాజు, సురేష్, బాల్‌రాజ్, మన్యం, రవి, మహేశ్, సాయి, సీతారాం, అంజి. శ్రీనివాస్‌నాయక్, అష్టల్, రమేష్, నజీర్‌గౌస్, రఫీక్, మహేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హాస్టళ్లలో పోలీసులు తనిఖీ..

నూతన సంవత్సరం నేపథ్యంలో పోచారం పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల హాస్టళ్లను పోలీసులు శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోచారం సీఐ రాజువర్మ ఆధ్వర్యంలో సిబ్బంది బృందాలుగా ఏర్పడి వెంకటాపురం, యంనంపేట్, జోడిమెట్ల, నారపల్లి, చౌదరిగూడలో కబోర్డ్స్, లగేజీ, బ్యాగులు పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ.. రాచకొండ సీపీ, డీసీపీ, ఏసీపీ ఆదేశానుసారం అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. - ఘట్‌కేసర్

దిష్టిబొమ్మ దహనం.. నాయకుల అరెస్ట్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 20 : పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్.సబిత నేతృత్వంలో సీఐటీయూ, కేవీపీఎస్, ఎన్‌పీఆర్‌డీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. వారిని పోలీసులు అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షురాలు మహేశ్వరి, ఎన్‌పీఆర్‌డీ యూనియన్ కార్యదర్శి చంద్ర మోహన్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ కార్యదర్శి యాదగిరి, శోభ, శ్రీలత, పాపయ్య, రఘు, సాయి పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 20 : మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. శాంటాక్లాస్ వేషధారణలో చిన్నారులతో క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రీస్తు పుట్టుకపై ప్రవచనాలు చేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రామ్మోహన్, అధికారులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ : క్రీస్తు మార్గంలో పయనించి సమాజానికి మంచి అందిద్దామని డీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు అన్నారు. గబ్బిలాల్‌పేట్‌లో యేసు అగ్నిజ్వాల మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం మినీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఎస్ఎస్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కేక్ కట్ చేసి 2025 నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ జాన్, బోల్లా పద్మారావు ముదిరాజ్, నరేందర్, నగేశ్, పరమేశ్‌చారి పాల్గొన్నారు.

115 నంబర్ బస్సును పునరుద్ధరించాలి

రామంతాపూర్ డివిజన్ ఆర్టీసీ కాలనీ నుంచి 115 నంబర్ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ.. శుక్రవారం కార్పొరేటర్ ఉప్పల్ డిపో మేనేజర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. 1 బస్సు నిలిపివేయడంతో స్థానికులు కోటి ఇతర ప్రాంతాలకు వెళ్లాటంటే ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. వెంటనే చర్యలు తీసుకుంటామని మేనేజర్ తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు.

- రామంతాపూర్

నవంబర్‌లో అత్యధిక ఇన్సెంటీవ్ సాధించిన కండక్టర్లు, ఇంధన పొదుపు డ్రైవర్లు, బస్సుల నిర్వహణలో ప్రతిభ చూపిన కార్మికులను రీజినల్ మేనేజర్ రాజశేఖర్ శుక్రవారం ప్రగతి చక్ర పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ అకవి, ఈఈ ఎన్ వెంకటరమణ, డిప్యూటీ ఈఈ విష్ణుమూర్తి, డిపో మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఏఈ స్నేహలత, సూపరింటెండెంట్ పీఎస్ఎన్‌రావు పాల్గొన్నారు.

- మేడ్చల్

ప్రయాణికులు ఆదరిస్తేనే ఆర్టీసీ మనుగడ



ప్రయాణికులు ఆదిరించినప్పుడే ఆర్టీసీకి మనుగడ ఉంటుందని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఘట్‌కేసర్‌లోని ఆర్టీసీ బస్‌స్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు గులాబీలిచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

- ఘట్‌కేసర్ రూరల్

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ ప్రభాకర్

శామీర్‌పేట, డిసెంబర్ 20 : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జడ్పీహెచ్ఎస్ లాల్‌గడి మలక్‌పేట ప్రధానోపాధ్యాయుడు ఎంవీ. శ్రీనివాస్ ప్రభాకర్ ఎంపికైనట్లు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు రాజగంగారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గిరిధర్, కోశాధికారి తుకారామ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విలీన గ్రామాలకు నిధులు కేటాయింపు

మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు నిధులు కేటాయిస్తున్న శుక్రవారం కౌన్సిల్ తీర్మానం చేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు రూ. 23 లక్షలు కేటాయిస్తున్న తీర్మానం చేశారు. కీసర డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటుకు రూ. 5 లక్షలు, కుందన్‌పల్లి రామలింగేశ్వర కాలనీలో నర్సరీకి ప్రహరీ నిర్మించుటకు రూ. 15 లక్షలు, కీసర బీసీ గురుకుల పాఠశాల వద్ద లైట్స్ రిపేర్, నూతన లైట్స్ వేయుటకు రూ. 5 లక్షలు కేటాయిస్తున్న తీర్మాణం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ నాగమణి, డీఈఈ బాలమురళి, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు, కో– ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు విద్యార్థినుల తరలింపు



మైనార్టీ గురుకుల పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డిని అడ్డుకుంటున్న కీసర పోలీసులు

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 20 : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు కలుషితాహారంతో అస్వస్థతకు గురై ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న విషయం తెల్సిందే. గురువారం మధ్యాహ్నం వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, తలనొప్పితో బాధ పడిన 33 మంది ఘట్‌కేసర్ తరలించారు. 15 మందిని గురువారం రాత్రే తిరిగి గురుకుల పాఠశాలకు తరలించారు. శుక్రవారం ఉదయం మరో 16 మందిని తరలించారు. మిగిలిన ఇద్దరిని సాయంత్రానికి పాఠశాలకు తరలించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులకు చికిత్స అందించేందుకు గురుకులంలోనే ఏర్పాట్లు చేశారు. కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది చికిత్స అందజేస్తున్నారు.

గురుకులం వద్ద బందోబస్తు..

33 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో గురుకులం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు, ప్రతిపక్ష నాయకులు ఆందోళన నిర్వహిస్తే అడ్డుకునేందుకు సన్నద్ధమయ్యారు. అస్వస్థతకు గురైన ఘటన వివరాలు తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వద్దకు ఆందోళన చేశారు. వారిలో తమ పిల్లలున్నారా.. అని ఆరా తీశారు. వారిని లోపలికి అనుమతించలేదు. దాంతో క్రిస్మస్ తర్వాత పంపిస్తామని తల్లిదండ్రులు కోరిన మేరకు కొందరని ఇంటికి పంపించారు.

అదనపు కలెక్టర్ సందర్శన..

మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో మేడ్చల్–మల్కాజిగిరి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా గురుకుల పాఠశాలను శుక్రవారం మధ్యాహ్నం సందర్శించారు. తరగతి గదులు, కిచెక్, సరుకుల నిల్వ ఉంచే గదులను తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, పరిసరాల పరిశుభ్రంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వానిది మొద్దునిద్ర

మున్సిపాలిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఆందోళన

విద్యార్థులు కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురి కావడంపై మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు నాయకులతో కలిసి గురుకులం ఎదుట ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదని విమర్శించారు. కోరుట్ల, కీసర, తాండూరు ప్రాంతాల్లో పాము, ఎలుక కాట్లు, విష ఆహారంతో బలిపుతున్నా పట్టకపోవడంతో దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకుల, సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు.

టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా మహాసభలను జయప్రదం చేయండి

శామీర్‌పేట, డిసెంబర్ 20 : టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా మహాసభలను జయప్రదం చేయాలని శామీర్‌పేట మండల అధ్యక్షుడు తిరుమలేశ్, జిల్లా కార్యదర్శులు దేవుజానాయక్, సత్యనారాయణ కోరారు. తూంకుంట జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర విద్యా మహాసభల గోడపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. మహాసభలకు ఉపాధ్యాయులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు నాగశారద, ఉపాధ్యాయులు వనజ, శ్రీనివాస్‌రెడ్డి, దేవి మంజూల, భాగ్య, సత్తిరెడ్డి, పద్మప్రియ పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

జవహర్‌నగర్, డిసెంబర్ 20 : ఓ యువతి అదృశ్యమైన ఘటన జవహర్‌నగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సేవాలాల్‌తండాలో గోవింద్ కుటుంబసభ్యులతో నివసిస్తున్నారు. గోవింద్ కుమార్తె శిల్ప 19న తన వస్తువులన్నీ తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. తన కుమార్తె వెళ్లిపోవడంలో దినేశ్‌రెడ్డి ప్రమేయం ఉన్నట్లు కుటుంబసభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

మరో ఘటనలో వృద్ధుడు..

వృద్ధుడు అదృశ్యమైన ఘటన దమ్మాయిగూడలో చోటు చేసుకున్నది. దమ్మాయిగూడ ప్రాంతంలో రామకృష్ణ కుటుంబసభ్యులతో నివసిస్తున్నాడు. రామకృష్ణ తండ్రి లక్ష్మీనర్సయ్య 17న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. దాంతో కుమారుడు రామకృష్ణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో చోరీ..

బంగారం, నగదు అపహరణ

ఘట్‌కేసర్ రూరల్ : అవుషాపూర్‌లోని బ్రహ్మంగారి ఆలయంలో చోరీ జరిగింది. బంగారు ఆభరణం, నగదును ఎత్తుకెళ్లిన ఘటన గురువారం అర్ధరాత్రి తర్వాత చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అవుషాపూర్‌లోని బ్రహ్మంగారి ఆలయ పూజారి గురువారం రాత్రి తలుపులకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. ఉదయం పూజ చేయడానికి ఆలయానికి వెళ్లి గేటు తాళం తీసి లోపలికి వెళ్లగా ఆలయం ప్రధాన తలుపునకు వేసిన తాళం పగులగొట్టి ఉంది. ఆందోళనకు గురైన పూజారి చూడగా స్వామి వారి అర తులం బంగారు ఆభరణం కనిపించలేదు. హుండీ కూడా లేకపోవటంతో స్థానికంగా వెతకగా చెట్ల పొదల నడుమ కనిపించింది. సంవత్సర కాలంగా డబ్బులు తీయలేదని రూ.50 వేలకు పైగా నగదు ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత

మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్, డిసెంబర్ 20 : క్రీడలతో శారీరక, మానసిక వికాసం సాధ్యపడుతుందని, విద్యార్థులు క్రీడల వైపు దృష్టి సారించాలని మల్లారెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ శాలిని, మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత, మార్షల్ ఆర్ట్స్ శిక్షకురాలు ప్రతిభ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. చాలా మంది తల్లిదండ్రులు క్రీడలు విద్యకు ఆటంకంగా భావిస్తారన్నారు. కానీ ఆటతో చదువుపై ఫోకస్ పెరుగుతుందన్నారు. శారీరకంగా, మానసికంగా ధృఢత్వం సమకూరుతుందని తెలిపారు. కళాశాలలో ఆసక్తి ఉన్న విద్యార్థినులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యార్థినులతో ఆటలు, కరాటే, కుంగుఫూ, మార్షల్ ఆర్ట్స్ ద్వారా స్వీయరక్షణను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ క్రీడా పోటీల్లో నగరంలోని వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, త్రోబాల్ తదితర పోటీలను నిర్వహించారు.

దిగొచ్చిన ప్రభుత్వం.. దీక్ష విరమించిన జేఏసీ

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 20: ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షను ప్రభుత్వం తరపున మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, బీ – బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్ జేఏసీ డిమాండ్లను అంగీకరించి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. 20 రోజులుగా అన్ని వర్గాలు, కులాలు, పార్టీలు, ప్రజలు బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ దీక్షలో పాల్గొన్నారు. గురువారం నుంచి భూ బాధితులు నిరసనకు దిగటంతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. దీక్షలో కూర్చున్న భానుక నవీన్, సాయికుమార్, ప్రసాద్ ముదిరాజ్, అంజయ్య చారి, వెంకటేశ్వర్లు చారి, డేగల వెంకటేశ్‌కు నిమ్మరసం తాగించి విరమింపచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగర ఆవు, షేక్ జహంగీర్, జేఏసీ సభ్యులు ప్రమోద్ గుప్తా, కమలాకర్, పల్లె విజయ్ గౌడ్, బచ్చు నగేష్, డాక్టర్ ముల్గురం జంగయ్య, కిరణ్, విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు.